


# హద్దుమీరి నడచువారు.....

ఎన్. సి.హెచ్. శ్రీనివాస వెంకటాచార్య

అప్పుడే భోజనం చేసి పడకకుర్చీలో నడుం వాల్చానో లేదో, ఇంటి బయట సైకిల్ బెల్ మోగటంతో బాటు "టెలిగ్రాం సార్" అనే కేక వినబడింది. ఒక్కఅంగలో వీధిలోకి వచ్చి, సంతకం చేసి టెలిగ్రాం అందుకున్నా.

"ఎర్రైవింగ్ కొత్తగూడెం థర్టియత్ ఈవెనింగ్ ట్రైన్ – గోపి" – ఇది ఆ టెలిగ్రాం సారాంశం. సంతోషంతో నా మనస్సు గంతులు వేయసాగింది. ఎంతో కాలంగా ఇద్దరం ఒకటిగా కల్సిమెల్సి తిరిగి చదువుకొన్న గోపీని గత 5, 6 యేండ్లుగా చూడటం పడలేదు. ఎన్నిసార్లో 'వస్తున్నా' అని వ్రాయటం, తిరిగి "యేదో కారణంగా రావటం కుదరలేదు" అనటమేగాని గోపీ యింతవరకు రానేలేదు. పోనీ నేనే వెడదామంటే ఈ అధ్యాపక జీవితంలో చాలీచాలని జీతంతో ఇంటి అవసరాలే చూడనా? విహార యాత్రలే చేయనా ?

ఎప్పుడూ ఏదో కారణం చెపుతూ "ఈసారి తప్పక వస్తాను" అని వ్రాస్తూ ఉంటే విసుగెత్తి "నువ్వసలు రానేవద్దు, ఓపిక చూచుకొని నేనే వస్తాలే" అని క్రిందటి వారం ఒక కార్డు ముక్క వ్రాసి పడేశాను. దాని ఫలితమే ఈ టెలిగ్రాం అన్నమాట.


ఇవాళే 30 వ తారీఖు. నేడో రేపో ఎలాగూ కొత్తగూడెం వెడదామనుకుంటున్నదే. ప్రభుత్వం వారి ధర్మమా అని కంపల్సరీ డిపాజిట్ బాపతు డబ్బు యున్నవే అందింది. "బొంబే డయింగ్ చీర కావాలనే మా శ్రీమతి గారి చిన్న కోరికను పెద్ద కాలంగా వాయిదాలేస్తూ వస్తున్నా. అందుచే యీ సి. డి. డబ్బు అందిన కారణంగా అది కాస్తా పులుసులో పడక ముందే ఆ ముచ్చట తీర్చాలనే సత్సంకల్పంతో కొత్తగూడెం ప్రయాణం పెట్టుకున్నా. కాకతాళీయంగా గోపీ టెలిగ్రాం రావటం, అతడు వచ్చేది గూడా యీరోజే కావటం మూలంగా తీర్థం, ప్రసాదం రెండూ కల్సి వస్తాయని బయలుదేరాను కొత్తగూడెం. ఇటు శ్రీమతి కోర్కె తీర్చటం అవుతుంది, అటు మిత్రుడ్ని స్టేషన్‌లో రిసీవ్ చేసుకోటం జరుగుతుంది అని.

అప్పటికే షుమారు 3 గంటలవుతోంది. రిక్షాలో వెడితేగాని బస్సు అందదు. ఎలాగైతేనేం రిక్షా దిగంగానే బస్సు సిద్ధంగా వుంది కదలటానికి. అమాంతం రిక్షా దిగి బస్సులో చతికిలబడ్డా. బస్సు సరిగ్గా 4 గంటల సమయానికి కొత్తగూడెం చేరుకుంది. ట్రైన్ రావటానికి యింకా 3 న్నర గంటల వ్యవధి ఉంది. షాపింగ్ పని చూసుకొని స్టేషన్‌కి వెడితే సరిపోతుందని బజారుకేసి దారితీశాను. పిల్లలకు కావల్సిన కొన్ని పుస్తకాలు వగైరాలు కొని మా శ్రీమతికి బొంబే డయింగ్ చీర పేక్ చేయించుకునేటప్పటికి 7 గంటలయింది. ఒక అరకప్పు కాఫీ పానీయం సేవించి మెల్లిగా స్టేషను వైపుకు బయలుదేరా.

ఎంక్వైరీ చేయగా ట్రెయిను అర్ధ గంట లేటు అని తేలింది. ప్లాట్‌ఫారం టికెట్ కొనుక్కొని ప్లాట్‌ఫారంమీద కాసేపు ఇటూ అటూ పచార్లు చేయసాగా. ఉబుసుపోకకు బుక్‌స్టాల్‌లోని పుస్తకాలు, చూస్తూ కాలం గడిపా. నిరీక్షణలో కాలం చాలా మెల్లగా నడుస్తోంది. ఆకాశంలో మబ్బులు కమ్ముకుంటున్నై. వర్షం పడే సూచనలు కన్పిస్తున్నాయి. ఆ వాతావరణం గీతాంజలిలోని "క్లౌడ్స్ హీప్ అపాన్ క్లౌడ్స్" అనే కవితను జ్ఞాపకం చేస్తోంది. ఆ కవితకు నేను చేసిన అనువాద గీతాన్ని మననం చేసుకొంటూ ప్లాట్ ఫారం మీద యీ మూల నుండి ఆ మూల వరకు తిరగటం మొదలుపెట్టా "అతిశయించె జలధరాలు, అంధకారమావరించె! ప్రాణసఖా ఒంటరినను, ప్రాంగణాన నిల్పితేల ?"

"నమస్తే సార్" అనే పలకరింపుతో ఉలిక్కిపడి వెనకకు తిర్గిచూశా. 22, 23






# హద్దుమీరి నడచువారు....

సంవత్సరాల స్ఫుర్ద్రూపియైన యువకుడు నవ్వుతూ నిలబడ్డాడు.

"నమస్కారం, నమస్కారం, బాగున్నావా బాబూ! ఎక్కడుంటున్నావ్?" అని అతడ్ని గుర్తుపట్టటానికి ప్రయత్నిస్తూ యథాలాభంగా ప్రశ్నించా. ఈ అధ్యాపక జీవితంలో షుమారు 18, 20 సంవత్సరాల సర్వీసులో ఎంతోమంది విద్యార్థులు చదువుకొని వెళ్ళిపోయింటారు. పెద్దవాళ్ళయింతర్వాత వాళ్ళు నన్ను చూసి ఎంతో ఆప్యాయంగా పల్కరించటం, వాళ్ళను గుర్తుపట్టలేక తెల్లముఖం వేయటం, యీమధ్య పరిపాటైపోయింది. వయస్సుతో పాటు వారిలో వచ్చే శారీరక మార్పులు యిందుకు కొంత కారణం కావచ్చు, ప్రతి సంవత్సరం క్రొత్త విద్యార్థులు పరిచయం కావటంతో పాత విద్యార్థులు క్రమేపీ స్మృతిపథంలో మరుగున పడుతూ ఉండటం మరియొక కారణం కావచ్చు ఏది ఏమైనప్పటికీ "నేను ఫలానా" అని చెప్పేదాకా పల్కరించిన వార్ని గుర్తుపట్టలేకపోవటం, గుర్తుపట్టలేదంటే వారు నొచ్చుకుంటారేమోయని గుర్తుపట్టినట్లే సంభాషించటం యీ మధ్య అలవాటు చేసుకొంటున్నా. ఈ యువకుడు నా పూర్వవిద్యార్థో, లేక నా పూర్వవిద్యార్థులలోని యెవరికో సన్నిహిత బంధువో లేక మిత్రుడో అయి ఉండాలి.

"ప్రస్తుతం డోర్నకల్‌లో ఉంటున్నాం సార్. ఈ మధ్యనే అక్కడికి ట్రాన్స్‌ఫరైంది. మా బావమరిది వివాహమంటే నాల్గురోజులు సెలవు పెట్టి వచ్చా" అన్నాడు నా పరామర్శపూర్వక ప్రశ్నలకు జవాబుగా.

"పోస్టల్లోనేకదూ పనిచేసేది?" అన్నా సరియైన సమాచారం రాబట్టే ఉద్దేశ్యంతో.

"కాదు సార్! ఎలక్ట్రిసిటీ బోర్డులో" అన్నాడు.

"అవును కదూ! మీ అమ్మా, నాన్నగారూ మీ ఊళ్ళోనే ఉంటున్నారా?" తిరిగి అతడ్ని గుర్తుపట్టలేని నా ప్రశ్న.

"నేను చదువుకొంటూండగానే మా నాన్నగారు పోయారుగదా సార్! మీరు మరచిపోయినట్లున్నారు" విచారంతోకూడిన జవాబు.

"అయాం సారీ! మీ చదువూ, సంధ్యా, మీ తాతయ్యగారు కొనసాగించారనుకుంటా" నొచ్చుకుంటూ, విషయసేకరణార్థం ప్రశ్నార్థకం గాని నా ప్రశ్న.

"కాదండి. మా తాతయ్యగారు నా చిన్నతనంలోనే పోయారు. మా మామయ్య చదువూ, ఉద్యోగం, అన్నీ ఏర్పాటుచేసి, పిల్లనిచ్చి పెండ్లి చేశాడు. నా వివాహానంతరం ఆయన కొత్తగూడెం వచ్చి ఇక్కడ సెటిలయ్యాడు. రైలు స్టేషనుకు వచ్చినప్పుడల్లా చిన్నప్పుడు మీరు చెప్పిన "రైలు పట్టాల కథ" గుర్తుకొస్తూ ఉంటుంది. మీ రెక్కడున్నా మీరు ఆ కథ మళ్ళీ చెప్పుతున్నట్లుగానే అనిపిస్తూ ఉంటుంది. ఇంతకీ అడగటమే మరచాను. మీ రిప్పు డెక్కడుంటున్నారు?" నా వివరాల్ని గూర్చిన అతని ప్రశ్న. "రైలు పట్టాల కథ!" ఎంత జ్ఞాపకం! నిజంగా ఉపాధ్యాయుని జీవితం ఒక రకంగా ధన్యమైందే! విద్యార్థుల హృదయాంతరాళాలలో ఏదో మూల జీవించే ఉంటాడు మరి!

నా వివరాలకోసం ఆ తంగా చూస్తున్న అతనికి జవాబు చెప్తూండగా రైలు సైగైనట్లు గంట కొట్టడంతో, సంభాషణ సాగిస్తూనే స్టేషను వైపుకు బయలుదేరాం. సరిగ్గా స్టేషను వద్దకు మేము చేరటం, రైలు ప్లాట్ ఫారం మీదకు రావటం ఒకేసారి జరిగింది.

సంభాషణ ఆపుచేసి యిద్దరం రైలు పెట్టెలకేసి చూస్తున్నాం. "అదిగో పెళ్ళివారు వచ్చేశారు సార్. సెలవు తీసుకొంటా. రేపే పెండ్లి. తప్పకుండా మీరు వచ్చి వధూవరులను ఆశీర్వదించాలి. భద్రాచలం శ్రీరామాలయంలో రాత్రి 10 గంటలకు సుముహూర్తం" అని గబగబగా చెపుతూ అతను సెలవు దీసుకొనీ, ఆడపెండ్లి వారిని రిసీవ్ చేసుకొనే ఏర్పాట్లకోసం అతను వెళ్ళిపోయాడు వాళ్ళున్న పెట్టె దిక్కుగా.

నా దృష్టి రైలు పెట్టెల వైపు పరుగిడుతోంది గోపీకోసం వెతుకుతూ. ఇంతలో ఒక పెట్టె కిటికీలోంచి చెయ్యి ఊపుతూ గోపీ కనిపించాడు. గబగబా అటు నడిచాడు రిసీవ్ చేసుకోటానికి.

"భద్రాచలం వైపు పోయే బస్సు సరిగ్గా 8 గంటలకు బయలు దేరుతుంది. అంటే యింకా 15 నిమిషాలు మాత్రమే టైముందన్న మాట" అన్నా గోపీతో

[36 వ పేజీ చూడండి]

యూకాన్

పేలుచుండ్రు నివారిణి.
అన్నిషాపులలోదొరకును

దీర్ఘవ్యాధులకు ఉత్తమ సిద్ధవైద్యం!

హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము(బుడ్డ), మూత్రవ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి

డా॥ దేవర, పోస్ట్ 551, మారాబడి గుడి వద్ద, తెనాలి.
బ్రాంచి: 26, వాల్ టాక్స్ రోడ్, మద్రాసు-17.

పిల్లలచదువులు
శ్రీ గిరిజా గైడ్సు
3, 4, 5 తరగతులకు
ప్రతి తరగతికి అన్నిసబ్జక్టులూ ఒకే పుస్తకంలో

దౌలి పిల్సు
REGD
వాడండి ముఖ్యంగా అలసట, నీరసం, శ్రమమూలాన కాళ్ళనొప్పులు, బాధలతో కూడిన, లేక ఆగిపోయిన బహిష్టుకు
SEALED PACKING 20 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
Mfrs SEENU & Co MADRAS-21

# హద్దుమీరి నడచువారు....

(18వ పేజీ తరువాయి)

క్షేమం చూసుకొంటూ, కరస్పర్శలూ, కుశల ప్రశ్నలూ అయింతర్వాత.

"అయితే ఇటు పోదాం రా" అంటూ ప్లాట్‌ఫారం మీద నుంచి స్టేషను గేటు వైపుకు వెళ్ళే బదులు, ప్లాట్‌ఫారం చివరి వైపుకు లాగుకొని పోసాగాడు.

"ఇటెటూ" అంటూనే అతణ్ణి అనుసరించాను అసంకల్పితంగా.

"అదిగో! ప్లాట్‌ఫారం చివరి నుంచి రైలు పట్టాలు క్రాస్ చేస్తే బస్‌స్టాండే కదా! 5, 6 నిమిషాలలో చేరుకోవచ్చు ఇటు నుంచి వెడితే!" అన్నాడు గోపీ.

"రైలు పట్టాలు క్రాస్ చేశా! అయితే అటు వద్దు. తిరిగే పోదాం రోడ్డు వైపు నుంచి. ఈ బస్సు పోతే ఇంకో బస్సు అవుతుంది" అన్నాను వెనక్కు లాగుతూ సంకోచంగా.

"ఏం? ఎందుకని? చూడు. ఆ పరుగెత్తుకొని వెళ్ళే వాళ్ళంతా బస్సుస్టాండుకు వెళ్ళేవారే" నా చెయ్యి పట్టుకొని ముందుకు లాగుతూ అన్నాడు గోపీ.

"వాళ్ళు వెడితే వెళ్ళారులే! మనం మాత్రం అటు వెళ్ళవద్దు!" చెయ్యి వదిలించుకొని ఆగిపోతూ అన్నాను.

"అదే ఎందుకని అడుగుతున్నా" అన్నాడు గోపీ. ఈలోగా ముంచుకొని వచ్చే ప్రమాదమేం లేదులే అన్నట్లు చూస్తూ.

"రైలు పట్టాలను క్రాస్‌చేసి వెళ్ళటం నేరం గదా! తెలిసివుండీ ఆ నేరం చేయటమెందుకు? నా కిష్టం లేదు. గేట్లోంచి తిరిగివెళ్దాంలే. ఆలస్యంఅయితే అవుతుంది" అన్నాను నా అయిష్టాన్ని స్పష్టంగా వ్యక్తీకరిస్తూ.

"నీ ఉపాధ్యాయ మనస్తత్వాన్ని పోనివ్వకున్నావు కాదు ప్రతిచిన్న విషయానికి ఏదో పెద్దపారం చెపుతూ. ఎంతోమంది వెళ్తున్న దారి వెంట మనం గూడా వెళ్ళటం వల్ల నష్టం ఏముంది? ఒకరికి ఇబ్బంది కలిగినంత వరకూ మనం ఏం చేసినా అది నేరం క్రింద లెక్క కాదు నా దృష్టిలో. కాగ దీనివల్ల మన కెటువంటి నష్టమూ లేదు. కేవలం లాభం తప్ప. లేని పోని సందేహాలు మాని తొందరగా నడు బస్సు దాటిపోగలదు" అని చెయ్యి పుచ్చుకొని గబ గబా నడువసాగాడు ఎంత గింజుకున్నా చెయ్యి విడువకుండా.

అయిష్టంగానే అడుగులు ముందుకు వేశాను. ప్రతంపెద్దా ఫలితందక్కలేదన్నట్లు మేము రోడ్డు ఎక్కి బస్‌స్టాండ్ గేటు లోనికి వచ్చేటప్పటికే మేం ఎక్కవల్సిన బస్సు ముందుకు దూసుకొని వచ్చింది. చెయ్యి అడ్డం పెట్టినా ఆగకుండా వెళిపోయింది.

"వెధవ సెంటిమెంట్సూ నువ్వూను. నిష్కారణంగా బస్సు దాటబెట్టావు. నీ పిడివాదం కట్టిబెట్టి ముందే నేను చెప్పినట్లు వినియుంటే ఝామ్మంటూ ఈ బస్సులో వెళ్ళిపోయే వాళ్ళం గదా!" అన్నాడు విసుక్కుంటూ గోపీ.

"పోతే పోయిందిలే. ఇంకో గంటలోనే యింకో బస్సు ఉండాలి. కాస్త కాఫీ తాగి రిలాక్స్ అయ్యేటప్పటికి ఆ బస్సు రానే వస్తుంది" అన్నాను అన్యమనస్కంగా.

"ఏమిటి అట్లా ఉన్నావ్? రైలు పట్టాలు దాటి నందుకేనా నీ యీ ఆలోచనంతా?" అన్నాడు వేళాకోళంగా నవ్వుతూ.


"ఔను. ఒకనాడు తెలియక చేసిన నేరం, యీనాడు తెల్సిచేశాను" అన్నాడు చికాకుగా.

"ఏమిటోయ్! నేరం, అపరాధం అంటూ పెద్ద పెద్ద మాటలు మాట్లాడతావ్? ఏ ఖూనీయో చోరీయో చేసినట్లు" అన్నాడు నా మాటలను తేలిగ్గా కొట్టి పారేస్తూ. "అయినా ఇంత చిన్న విషయాన్ని గూర్చి అంత పెద్దగా ఎందుకు ఆలోచిస్తున్నావో నాకేమి అర్థం గావటం లేదు" అన్నాడు మళ్ళీ — తెచ్చిపెట్టుకున్న కుతూహలాన్ని ప్రదర్శిస్తూ.

"కారణం చెప్పాలంటే అది ఒక కథే అవుతుంది. పదే పద. ముందు కొంచెం కాఫీ తాగి ఆ బెంచీమీద కూర్చుందాం" అంటూ క్యాంటీన్‌లోకి దారితీశా. ముఖం కడుక్కొని కాఫీ తాగేటప్పటికి కాస్త మనస్సు కుదుటబడినట్లు తోచింది. కారా పాన్ వట్టించి, సిగరెట్ పొగ పీలుస్తూ ఇక నీ కథ కానీ అన్నట్లుగా నా కేసి చూశాడు బెంచీమీద కూచుంటూ. ఇక తప్పదన్నట్లు కథ మొదలుపెట్టా —

"... చాలా కాలంనాటి సంగతి. అప్పుడు నేను 8వ తరగతి చదువుతుండే వాణ్ణి. ఏ వారానికో, 15 రోజులకో ఏలూరు వెడుతూ ఉండేవాళ్ళం భీమడోలు నుంచి.

ఏలూరు స్టేషన్‌లో దిగి, రైలు పట్టాలు దాటి, కాలవ గట్టువెంట పెద్దబజారుకు వెడుతూ ఉండేవాళ్ళం. బజారు పని చూసుకొని, ఏ సినిమాయో చూసి, తిరిగి అదే దారివెంట ఏలూరు స్టేషనుకు వచ్చి రైలెక్కేవాళ్ళం. ఒకసారి అలాగే రైలు పట్టాలు దాటి వెడుతూ ఉండగా ఇద్దరు కానిస్టేబుల్స్ మమ్మల్ని అపుచేయటం జరిగింది. అలా అపుచేయబడ్డ 25, 30 మంది జనంలో నే నొక్కడినే కుఱ్ఱాడ్ని. టికెట్టు లేదని అటకాయిస్తున్నారేమో అనుకొని టికెట్టు తీసి చూపించా. వాళ్లదేం పట్టించు


# అతి గాఢంగా పనిచేసే అమృతాంజన్ డెర్మల్ ఆయింట్‌మెంట్

చర్మవ్యాధులకు ఉపయోగపడే సాధారణ ఆయింట్‌మెంట్లు ఎక్కువగా చర్మం లోపలకి ప్రవేశించలేవు. కాని అమోఘమైన చర్మరోగ నివారణ ఔషధాలు విశిష్టంగ చేరివుండటంచేత అమృతాంజన్ డెర్మల్ ఆయింట్‌మెంటు మాత్రము లోపలకి ప్రవేశిస్తుంది. సాధారణ చర్మవ్యాధులను అతి శీఘ్రంగా నిర్మూలించి చర్మాన్ని పూర్వస్థితికి తెచ్చి సహజంగాను ఆరోగ్యవంతంగాను ఉంచుతుంది.

అమృతాంజన్-డెర్మల్ ఆయింట్‌మెంట్ తామర, గజ్జి, దురద ఇతర చర్మ రోగాలకు ఆదర్శమైన నివారిణి.

నేడే ఒకటి కొనండి!




**అమృతాంజన్ లిమిటెడ్** 14/16 లజ్ చర్చిరోడ్డు మద్రాసు 600 004

SAA/AM/1906 RI TEL

# సరళ గృహ వైద్యము

**రచన : ఆర్. సుబ్బారావు, M. B. B. S.**

ఇందు 194 వ్యాధులకు ఇంటియందు ఆకుకూరలు కాయగూరలు, సుగంధకూరలు, పువ్వులు, పండ్లు, సుగంధ ద్రవ్యాలు ద్రవ పదార్థములనుండి ఇంటిలోనే తయారు చేసుకొని వైద్యము చేసుకొను పద్ధతులు ఇందు వివరించబడినవి తెలుగులో ప్రతి ఒక్కరికి తెలిసే విధముగా వ్రాయబడినది. ప్రతి ఇంట వుండదగ్గ పుస్తకం.

రు. 12 లు మనియార్డరు ద్వారా పంపినయెడల రిజిస్టర్డు డెలివరీలో పంపబడును

**పంచాయితీ ఎయిడ్స్,**

10-7-40, ఫోర్టుగేట్, రాజమండ్రి-533101.



# BHARAT ENTERPRISES [Regd No. 250/78]

FINANCE & SAVINGS

**MIHIJAM - 815354 (BIHAR)**

"బీహార్ గ్రూపు"లో మీ పేరు నమోదు చేయించుకోండి. మీరు చేయవలసిందల్లా ప్రతి నెల రూ. **25/-** చొప్పున 20 నెలలు మాత్రమే చెల్లించాలి. మీకు ఒక నంబరుగల పాస్ బుక్ పంపబడును. ఆ పాస్‌బుక్ మీకు 60 నెలలు స్కీము చివరవరకు ఉండును.

.......................ప్రత్యేక ఆకర్షణలు.......................

1. ఋణ సౌకర్యం :— ప్రతి సభ్యునకు రూ. 5,000/— వరకు కంపెనీ ఋణం మంజూరు చేయబడును. 'లోను' పొందుటకు ఎట్టి విధమైన సెక్యూరిటీలు అవసరములేదు. 'లోను' గ్యారంటీ. సభ్యునిగా చేరినవెంటనే ఋణంకొరకు అప్లికేషను పెట్టుకొనవచ్చును. 'లోను' కొరకు పూర్తి వివరములు మెంబరు అయినవారికి మాత్రమే పంపబడును.
2. మీరు చెల్లించు సొమ్మునకు పూర్తి సెంట్రల్ బ్యాంకు గ్యారంటీ గలదు.
3. మొత్తం బహుమతులు రూ. 38,40,000/- మొత్తం సభ్యులు 99,999. మొత్తం బహుమతుల సంఖ్య 48,300. [ఇంకా ఎన్నో ప్రత్యేక బహుమతులు గలవు]

మీ సభ్యత్వపు మొదటి నెల సొమ్ము రూ. 25/- సెంట్రల్ బ్యాంకు డ్రాఫ్టు/M O./I.P.O. ద్వారా పై అడ్రసునకు పంపండి.

మా ఏజెంట్లు : (1) శ్రీమతి డి. సూర్యకుమారి Rly Q No. L/11/1 కంటాబంజి (ఒరిస్సా). (2) శ్రీ బి. సుందరరావు, శేర్-ఏ-పంజాబ్, 389 బి, లెమింగ్టన్‌రోడ్, బొంబాయి—4. (3) శ్రీ సామగంటి శ్రీకాంత్, పెద్దకూరపాడు, (జిల్లా) గుంటూరు. (4) శ్రీ కె. నారాయణగౌడ్, పి. యస్. బ్రాంచి, కల్వకుర్తి (జిల్లా), మహబూబ్‌నగర్. (5) శ్రీ నల్లమిల్లి శ్రీరామరెడ్డి, పరిగె హైస్కూల్, పామర్రు—533 305. (6) శ్రీమతి పి. బృందామణి, C/o Dr. P. శ్రీనివాసులు, రీజనల్ కేటిల్ డెవలప్‌మెంట్ యూనిట్, పెనుమూరు, (జిల్లా) చిత్తూరు.


## హద్దుమీరి నడచువారు....

కోకుండా "పదండి పోలీస్ స్టేషన్‌కు" అంటూ గొర్రెల మందను తోలుకొనిపోయి నట్లు మమ్మల్ని నడిపించ సాగారు. టిక్కెట్టుందిగదా అనీ అంతమంది ఉన్నారుగదా అనీ లేని ధైర్యం తెచ్చుకొని, లోపల్నుంచి వచ్చే భయాన్ని అణుచుకొంటూ మందలోని గొర్రెలాగా తలవాల్చి వారితో నడవసాగా. పెద్ద వంతెన దగ్గరకు వచ్చేటప్పటికి పోలీసులతో ఏదో గుసగుసలాడి మా బృందం లోని సగం మంది తప్పుకున్నారు. వంతెన దాటి క్రమ వంతెన సమీపానికి వచ్చేటప్పటికి మరి కొంతమంది దాటుకున్నారు. అలా పోయినవారు పోగా గోపాల్ అండ్ కో ప్రాంతానికి వచ్చేటప్పటికి నాతోపాటు ఐదు గురం మాత్రమే మిగిలాం. అప్పటివరకూ నాలోనున్న తెచ్చిపెట్టుకున్న ధైర్యం కాస్తా ఎగిరిపోయి దానిస్థానే భయం తలెత్తసాగింది.

"ఇక్కడే ఉండండి" అని కోటలోని రావిచెట్టు దగ్గర మమ్మల్ని విడిచి పెట్టి, సమీపంలోని పోలీస్ స్టేషన్లోకి వెళ్ళారు ఆ కానిస్టేబుల్సు.

"మనల్ని ఏంచేస్తారు? మిగిలినవాళ్ళేమయ్యారు?" పోలీసులు దగ్గరలేరనే ధైర్యంతో నాలో నున్న ఒక పెద్దమనిషిని అడిగా కుతూహలం పట్టలేక.

"మనమీన కేసు పెడతారట. మిగిలిన వాళ్ళంతా పోలీసులకు తాంబూలం సమర్పించి బయటపడ్డారు." ఆ పెద్దమనిషి వివరణాత్మకమైన జవాబు.

"కేసు పెడతారా? అయితే నేను కూడా ఒక తాంబూలం కొనుక్కొచ్చి యిస్తాను" అన్నాను, వాళ్ళంతా తాంబూలం కొని యివ్వలేనివారు కాబోలు అనుకొంటూ.

"తాంబూలం అంటే ఉట్టి తాంబూలం కాదయ్యా బుల్లోడా! ఘట్టి తాంబూలం" అంటూ నవ్వాడు రైతులాగా కనబడుతున్న మరో పెద్ద మనిషి.

"గట్టి తాంబూలమా? అంటే?" తెల్లముఖం వేశాను ఆయనకేసి చూస్తూ.

"ఇంతకీ మీ దేవూరు?" మరో పెద్ద మనిషి ప్రశ్న. నన్ను గూర్చిన వివరణంతా తెలియజేశా.

"ఓహో పురాణం పంతులగారి అబ్బాయివా? నీకేం భయం లేదు లే.

మేమున్నాంగా!'' అన్నాడు నాల్గో పెద్ద మనిషి.

''మీది మా వూరేనా? '' ప్రశ్నించా, నీళ్లల్లో మునిగిపోయే వాడికి ఏదో గట్టి ఆధారం దొరికినప్పుడు కలిగే సంతోషంతో.

''ఔను. మీ నాయనగారు మాకు బాగా తెల్సులే. మరేం భయపడబోకు. నిన్నెవరైనా ఏమైనా అడిగితే నాతో బాటు వచ్చానని చెప్పు'' అన్నాడాయన, నాలో కొత్త ధైర్యాన్ని రేకెత్తించటానికి ప్రయత్నిస్తున్నట్టు నాకేసి చూస్తూ.

ఇంతలో మమ్మల్ని అక్కడికి తీసుకొని వచ్చిన పోలీసులు వచ్చి మా పేరూ, ఊరూ మొదలగు వివరాలన్నీ అడిగి, వ్రాసుకొని, ''ఇక్కడే వుండండి'' అంటూ తిరిగి వెళ్లిపోయారు.

మిట్ట మధ్యాహ్నం అయింది. ఎండ తీవ్రంగ వుంది. వేడిగాడ్పు వీస్తోంది. ''ఏకేం భయం లేదులే'' అని చెప్పిన మా వూరి పెద్దమనిషి తానో షోడా తాగుతూ నాకో షోడా కొట్టించాడు. కాలం చాలా ఇబ్బందిగా గడుస్తోంది.

''ఆకలేస్తోందా బాబూ? ఏమన్నా టిఫిన్ చేస్తావా?'' ఆదరంగా నాకేసి చూస్తూ అడిగేడు మా వూరి పెద్ద మనిషి. మొహమాటంగా, బిడియంగా తల వూపాను.

''అయితే పద. ఇక్కడే ఒ హేటలు ఉంది. కాస్త ఏమైనా తినివద్దాం'' అని తీసుకొని వెళ్లాడు, మిగిలిన వారితో యిప్పుడే వస్తామని చెపుతూ.

గోపాల్ అండ్ కో కు ఎదురుగా 'ఆచార్య కేఫ్' అని వ్రాసివున్న కేఫ్‌లోనికి వెళ్ళాం. ఒక ప్లేటు ఇడ్లీ, ఒక మినపట్టూ తిని, అరకప్పు కాఫీ తాగేటప్పటికి ఆత్మారాముడు చల్లబడ్డాడు. బిల్లు చెల్లించి ''వెడదాం రా బాబూ''- అంటూ కోటలోని రావిచెట్టుకేసి దారి తీశాడు.

మమ్మల్ని దూరం నుంచి చూస్తూనే ''తొందరగా రండి'' అన్నట్లు చేతులూపారు మా జట్టులోని మిగిలిన ముగ్గురు పెద మనుష్యులు. అది చూసి గబగబా అడుగులు వేశాం రావిచెట్టుకేసి వారిని కల్సుకోటానికి.

''కోర్టులో విచారణ ప్రారంభం కాబోతోందనీ, సిద్ధంగా ఉండమనీ చెప్పి వెళ్లారు పోలీసులు'' వివరించారు ఒకాయన మా ఆతృతను కనిపెట్టి.

మే మయిదుగురం కల్సి ప్రక్కనే ఉన్న కోర్టు హాల్లోకి వెళ్లాం. వెళ్లిన 5 నిమిషాలకు మాలోనున్న ఒకర్ని పేరు పెట్టి పిలిచారు. ఆయన ముందుకు వెళ్ళాడు. ఊర్నూ, పేరూ అడిగిన మీదట ''నేరం ఒప్పుకొంటారా?'' అంటూ ప్రశ్నించారు మేజిస్ట్రేటుగారు. నేరం ఒప్పుకుంటూ ''యింకెప్పుడూ చెయ్యనన్నాడు ఆ పెద్దమనిషి. 2 రూపాయలు ఫైన్ వేసి, యింకొకర్ని పిలిచారు. ఆయన కూడా నేరం ఒప్పుకొనగా ఫైన్ చెల్లించమన్నారు.

వారు టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేశారు కాబోలు నేరం ఒప్పుకొంటున్నారు అని అనుకొన్నా. కానీ వారిలో ఏ ఒక్కరూ టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసేవారిలా కనబడటంలేదు. అందుచేత కొంచెం ఆశ్చర్యం కూడా కల్గింది.

తరువాత నన్ను పిలిచారు. పేరూ, ఊరూ వివరాలు అడిగిన తర్వాత ''నేరం చేశావా ?''అని అడిగారాయన. ఆ మాటతో నా అభిమానం దెబ్బతింది. ఉక్రోషం ముంచుకొని వచ్చింది.

''లేదండి. టిక్కెట్టున్నదని చెపుతున్నా వినిపించుకోకుండా పోలీసులు నన్ను ఇక్కడికి తీసుకొని వచ్చారు'' అన్నా ఉక్రోషాన్ని ఆపుకుంటూ.

''అది సర్లేనయ్యా. టిక్కెట్టుంటే ఉండనీ. నేరం చేశావా అని అడుగుతున్నా'' అన్నారాయన.

''టిక్కెట్టుండగా యింకా నేర మేమిటండీ ?'' కుర్రతనపు ఉడుకుమోతుతనంతో ప్రశ్నాత్మకమైన నా జవాబు.

''నిన్ను పోలీసులు ఎక్కడ ఆపుచేశారు?'' కళ్లజోడు లోంచి ప్రశ్నార్థకంగా నాకేసి చూస్తూ అడిగారాయన.

''రైలు పట్టాలు దాటి కాలువ గట్టు ఎక్కుతుంటే''ధీమాతోగూడిన నా జవాబు.

''అంటే పట్టాలు దాటి వచ్చావా ? స్టేషన్‌లో దిగిన వాడివి స్టేషను బయటకు వెళ్ళకుండా పట్టాల మీదుగా ఎందుకు వచ్చావ్?'' చికాకు కనపడనీయకుండా చిరునవ్వును అడ్డం పెట్టుకొన్న ఆయన ప్రశ్న.

''అటు రోడ్డు తిరిగి రావటం కంటే, ఇటు అడ్డంగా వస్తే బజారు దగ్గరండి. ఇంతకు ముందు కూడా అదే దారివెంట చాలాసార్లు వచ్చా'' అన్నాను, ఇంతకు ముందు నేరం కానిది యిప్పుడు కొత్తగా నేరం ఎట్లా అవుతుంది అన్నట్లు.

''అంటే ఇప్పుడే కాదు. ఇంతకుపూర్వం కూడా ఇదే నేరం అనేకసార్లు చేశావన్న మాట'' అన్నారాయన రెట్టిస్తూ కవ్వింపుగా నవ్వుతూ.

'నేరం'అనే మాటను నొక్కి పలుకుతూ కవ్వింపుగా అనేటప్పటికి నిజంగా నాకు



## క్రీ॥ శే॥ వినూమన్‌కడ్

బ్యాటింగ్ లోను, బౌలింగ్ లోను తన ప్రతిభను చూపించిన క్రికెట్ ఆటగాడు శ్రీ వినూమన్‌కడ్ తన 62వ ఏట 1978 ఆగష్టు 21వ తేదీన బొంబాయిలో కన్ను మూశారు.

ఎడమ చేతితో బౌలింగ్, కుడి చేతితో బ్యాటింగ్ చేయటం ఈయన ప్రత్యేకత. ఒక టెస్టు మ్యాచ్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో సెంచరీ చేసి, ఐదు వికెట్లు తీసుకున్న భారతీయు లిద్దరిలో ఈయన ఒకరు 1955–56 లో న్యూజిలాండ్‌తో మన దేశంలో ఆడిన టెస్టు మ్యాచ్ సిరీస్‌లో రెండు ''డబుల్ సెంచరీలు'' చేసారు ఆ ఘనతను పొందిన భారతీయ ఆటగాడు ఈయన ఒక్కరే.

ఈయన మొత్తం 44 టెస్ట్ మ్యాచ్‌లు ఆడారు 2109 పరుగులు చేసారు. 1501 పరుగులు యిచ్చి 162 వికెట్లు తీసుకున్నారు. ఈయన చేసిన పరుగులలో ఎక్కువ స్కోరు 231. 1951 లో మద్రాసులో ఇంగ్లాండుతో ఆడిన టెస్టులో 108 పరుగులు యిచ్చి 12 వికెట్లు, 1952 లో న్యూఢిల్లీలో పాకిస్తాన్‌తో ఆడిన టెస్టులో 131 పరుగులు యిచ్చి 13 వికెట్లు తీసుకున్నారు పాక్ పర్యటించిన భారతీయ బృందానికి ఈయన నాయకత్వం వహించారు.

తీవ్రమైన గుండెపోటు, అనంతరం మెదడులోని రక్తనాళాలు పగిలి పోవటంవలన ఈయన మరణించారు ఈయనకుభార్య, ముగ్గురుకుమారులు వున్నారు. ప్రముఖ క్రికెట్ ఆటగాడు అశోక్ మన్‌కడ్ ఈయన కుమారుడే! మన్‌కడ్ భారతీయ క్రికెట్ చరిత్రలో సువర్ణాధ్యాయాన్ని పొందగల గొప్ప వారు.

## హద్దుమీరి నడచువారు....

ఏడుపు వచ్చినంత పనైంది. అయినా బలవంతంగా దిగమింగా.

''నేనేం నేరం చేయలేదండి. టిక్కెట్టున్నదని చెపుతున్నానుగా!'' అంటూ చొక్కా జేబులోంచి టిక్కెట్టు తీసి చూపించా.

''టిక్కెట్టు కేమిలే! పట్టాలు దాటావంటావ్ నేరం చెయ్యలేదంటావ్. రైలు పట్టాలు దాటటం నేరమని నిజంగా నీకు తెలియదా?'' అన్నారు బిగ్గరగా నవ్వుతూ.

ఆ మాట వింటూనే నేను నిలువునా నిర్ఘాంతపోయాను. 'నేను దోషిని కాను' అనే ధైర్యం పోయేటప్పటికి నా కండ వెంట నీళ్ళు బొటబొటా కారాయి ఎంత ఆపు కుందామన్నా ఆగకుండా.

''ఏమయ్యా! మాట్లాడవు? 'హద్దు మీరి నడచు వారు దండింపబడుదురు!' అని ఆ పట్టాల దగ్గర బోర్డుమీద వ్రాసి ఉంటుందే! నీ వెప్పుడూ చూడలేదా?'' అని తిరిగి తిరిగి నవ్వుతూ ప్రశ్నించారు.

పట్టాలు దాటినప్పుడల్లా ఆ బోర్డు చదువుకుంటూనే దాటేవాడ్ని. కానీ దాన్ని గురించి ఎప్పుడూ ఆలోచించలా. దానిఅర్థం 'ఇది' అని నాకు తోచలా.

''చూశాను'' అన్నట్లుగా తలాడించాను గోప్యాన్ని గ్రహించటంవల్ల కలిగిన సిగ్గుతో తలవాల్చుకుంటూ.

''మరి దాని అర్థం ఏమిటంటావ్?'' కవ్వింపుతో తిరిగి రెట్టించారాయన. ఎంత ఆపుకున్నా దుఃఖం ఆగలేదు. నాకు తెలియకుండానే వెక్కి వెక్కి ఏడ్పు వచ్చేసింది.

''చూడబ్బాయ్! వీరిలో నీకు తెల్సిన వారెవరైనా ఉన్నారా?'' నా పరిస్థితిని గమనించారు కాబోలు విషయాన్నిమారుస్తూ ప్రశ్నించారు విషయం మారేటప్పటికి నా దుఃఖానికి ఆనకట పడింది.

''అయితే మాతోబాటు పట్టాలు దాటిన వారు 30 మంది దాకా వున్నారండి. వారందర్నీ విడిచిపెట్టి మమ్మల్నైదుగుర్నే ఇక్కడికి తీసుకొని వచ్చారండి' అన్నాను మెల్లిగా నసుగుతూ, విద్యార్థుల్లో అల్లరి చేసిన వారందరూ తప్పించుకోగా, తప్పించుకోలే దొరికిపోయి దండింపబడబోయే విద్యార్థి తన ఉపాధ్యాయునితో ఫిర్యాదుచేస్తున్నట్లుగా.

''ఏం? ఎందుకు విడిచిపెట్టారుట?'' అన్నారాయన ఆశ్చర్యంతో కూడిన కుతూహలంతో.

''వారంతా తాంబూలం యిచ్చారుటండి. నేను కూడా తాంబూలం కొనుక్కొచ్చి యిస్తానంటే...''

''ఆఁ! ఇస్తానంటే?'' కుతూహలం రెట్టింపయిన ప్రశ్న.

''ఉట్టి తాంబూలం కాదు. గట్టి తాంబూలం అన్నారండి. అదేమిటో మరి!'' అన్నాను మెల్లగా.

''ఎవరూ అలా అంది?'' తిరిగి కుతూహలంగా ప్రశ్నించారు. నేను నా తర్వాతనున్న వారి వైపుగా వెనక్కు తిరిగి చూశా. నా చూపు నందుకొని నాకు కాఫీ, టిఫిన్ యిప్పించిన మావూరి పెద్దమనిషి ముందుకు వచ్చాడు చేతులు జోడిస్తూ.

''ఈ బాబుకి ఏమీ తెలియదండి మే మా దారిన వస్తుంటే మా వెంట వచ్చాడండి. ఈ బాబు జుల్మానా కట్టాల్సివస్తే మేం కడతామండి'' అన్నాడాయన వినమ్రంగా.

''చూడు శర్మా! చదువుకొంటున్న నువ్వు విద్యార్థివి. తెలిసి చేసినా తెలియక చేసినా నేరం నేరమే ఔతుంది. ఇకముందెప్పుడూ యిలా రైలు పట్టాలు దాటకు. దానివల్ల దాటేవారికి ప్రమాదం కలుగుతుంది. అట్టి ప్రమాదాలు రాకుండా అరికట్టడానికే పట్టాలు దాటటం నేరం అని ప్రభుత్వం వారు అంటున్నారు. అందుచేత యికముం దెప్పుడూ నువ్వు అట్టి నేరం చేయకు. అంతేకాదు. నీతో చదువుకొంటున్న పిల్లలకు కూడా తెలియ చెప్పి అట్టి నేరం జరగకుండా చూడు 'హద్దుమీరి నడచు వారు దండింప బడుదురు' అన్న వాక్యం ఇప్పటికైనా నీకు అర్థమైందనుకుంటా. ఏం?'' అన్నారాయన సానునయంగా.

''నీమీద కేసు కొట్టేస్తున్నాను వెళ్ళిరా. అలా చేస్తావు కదూ?'' అన్నారు ఎంతో ప్రేమతో. కృతజ్ఞతతో రెండు చేతులూ జోడించి హృదయపూర్వకంగా నమస్కరిస్తూ బయటకు వచ్చాను.

అప్పటికి మొదటి యిద్దరూ జుల్మానా చెల్లించి బయట నిలబడి వున్నారు. వారి వైపుగా నడిచా.

"బలేగా చేశావయ్యా అబ్బాయ్! పోలీసుల గుట్టు కాస్తా రట్టు చేశావ్" అన్నారు నన్ను చూసి నవ్వుతూ ఆ ప్రక్కనే ఉన్న మమ్మల్ని తీసుకొని వెళ్ళి కేసు పెట్టిన పోలీసులు నావైపు కొరకొరా చూశారు వారి నవ్వుకు కానీ, వీరి కోపానికి కాని కారణం నాకు మాత్రం అర్థం కాలేదు అప్పుడు.

ఇంకో 5 నిమిషాలలో మిగిలిన యిద రూ కూడా బయటకు వచ్చేశారు. మా వూరి పెద్దమనిషితోపాటు ఆ సాయంత్రానికి తిరిగి యింటికి చేరుకున్నా. అప్పటి నుంచీ రైలు పట్టాలు చూసినప్పుడెల్లా ఆ చిన్న నాటి సంఘటన నా కళ్ళముందు మెదులుతూ ఉంటుంది."

కథ పూర్తి చేసేటప్పటికి మే మెక్కవల్సిన బస్సు దూసుకొంటూ వచ్చి మా ముందు నిలబడింది. ఓ దీర్ఘ నిట్టూర్పు విడుస్తూ లేచి నిలబడ్డా.

"అయాం సారీ! నీతో బలవంతంగా మళ్ళీ అదే తప్పు చేయించావన్నమాట. అయితే యీ తప్పు నీదికాదు. నాదే ఔతుంది. బలవంతంగా నీ కిష్టంలేని పని చేయించాను కాబట్టి." అంటూ తను కూడా లేచాడు గోపీ.

"కూడదు అనుకొన్నది ఎవరి ప్రోద్బలం వల్లనైతేనేం నేను చేశాను. చూస్తూ నీతో చేయించాను. ఏమిటో యీ బలహీనత; అందుకే మనం కేవలం మానవ మాత్రులుగా మిగిలి పోన్నామేమో!" అన్నారు బరువుగా.

"లేకపోతే మానవులంతా దేవతలై పోరూ? అప్పుడీ మానవ లోకం ఏమైపోవాలి?" ఛలోక్తిగా ప్రశ్నించాడు గోపీ నా మనోభారాన్ని తగ్గించాలని ప్రయత్నిస్తూ.

"నిజమేనేమో! పద. బస్సు బయలు దేరుతుంది" అంటూ బస్సు కేసి నడిచాను. పేకెట్టు చేతిలోకి తీసుకొంటూ.

బస్సు చాలా రద్దీగా ఉంది. లోనికి ఎక్కటానికి జనం తోసుకొంటున్నారు. ఆ తోపులాట అయింతర్వాత ఎక్కుదామని ఒక ప్రక్కగా మేమిద్దరం నిలబడి చూస్తున్నాం. ఇంతలో ఎవరో కాకీ యూనిఫారంలో నున్న వ్యక్తి ఖంగారుగా వచ్చి, గూడ్సు యాక్సిడెంట్ అయిందనీ, డిపోలో పని చేసే వారి తాలూకు ఒక స్త్రీ బిడ్డతో సహా పట్టాలు దాటుతూ గూడ్సు క్రింద పడిందనీ కండక్టరుతో చెప్పి త్వర త్వరగా వెళ్ళిపోయాగ. బస్‌స్టాండ్‌లో నున్న ఆర్. టి. సి. ఉద్యోగులూ, ప్రయాణీకులూ కూడా ఆదుర్దాగా ఆ వైపు గబ గబా వెడుతున్నారు. మేం కూడా వెళ్ళాం

చంటిపిల్ల రెండుగా చీలిపోయింది తల్లి కుడి చేయి తెగిపోయింది మోచేతి వరకు, రక్తం ప్రవహించి గడ్డ కటింది స్పృహలోకి ఒకసారి వచ్చి బిడ్డను చూసుకొని తిరిగి స్పృహ కోల్పోయింది తల్లి. పట్టాలు దాటుతూండగా రైలింజను కూత విని గబ గబా దాట ప్రయత్నించగా చీర కుచ్చెళ్ళు పట్టాలకున్న మేకులకు పట్టుకోవటం అనుకోని వేగంతో గూడ్సు రావటంతో చేస్తలు దక్కిపడి పోవటం, గూడ్సు వెళి పోవటం జరిగిందని తెల్సుకొని కొయ్యబారి పోయాను. గోపీ కళ్ళ వెంబడి అశ్రుధార ప్రవహిస్తోంది.

"ఇక చూడలేను శర్మా. పోదాంపద. ప్రతి విషయాన్ని తేలిగ్గా కొట్టిపారేసే నా మనస్తత్వానికి సిగ్గుపడుతున్నాను చిన్న విషయాన్ని గూడా ఎంతో నిశితంగా చూసే నీ ఉపాధ్యాయ మనస్తత్వానికి జోహారులర్పిస్తున్నాను" అన్నాడు గోపీ అప్రతిభుడై నా కేసి చూస్తూ.

తలనొప్పా? అయితే
తీసుకోండి ఒక గ్లాసెడు
నీళ్లు



మరియు ఒకే ఒక
సారిడన్

[SP-2130]